ప్రజాశక్తి

శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

రాజధానిలో కొత్త రైల్వేలైన్లు

- భూసేకరణకు రెవెన్యూ అధికారుల కసరత్తు
- నాలుగు జిల్లాల పరిధిలో 1125 ఎకరాలు గుర్తింపు
- అధీకృత అధికారిగా జాయింట్ కలెక్టర్ భార్గవతేజ



ప్రతిపాదిత రైల్వేలైను మ్యాప్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని అమరావతిని దేశ వ్యాప్తంగా అన్ని మార్గాలతో అనుసంధానం చేస్తూ రూపొందించిన రైల్వే ప్రాజెక్టు భూసేకరణకు రెవెన్యూ అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్ జిల్లాల పరిధిలో 1125 ఎకరాలు అవసరమని అంచనా వేశారు. భూసేకరణకు సంబంధించి గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవతేజను అధీకృత అధికారిగా ప్రభుత్వం నియమించింది. జెసి భార్గతతేజ ఆధ్వర్యంలో భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది.

అమరావతి ప్రాంతానికి విజయవాడ-హైదరాబాద్, విజయవాడ-చెన్నై, బెంగుళూరు, హౌరా మార్గాలకు అనుసంధానం చేస్తూ ఈ కొత్త రైల్వేలైన్ 2017-18 లోనే మంజూరైంది. ప్రధానంగా ఎర్రుపాలెం-అమరావతి- నంబూరు మధ్య 56.53 కిలోమీటర్ల మేర డబల్ లైన్ ట్రాక్ నిర్మాణం చేయనున్నారు. అమరావతి-పెదకూరపాడు మధ్య 24 కిలోమీటర్ల సింగల్ లైన్ కు ఏర్పాటు చేస్తారు. సత్తెనపల్లి- నరసరావుపేట మధ్య 25 కిలోమీటర్ల సింగిల్ లైన్ కలిపి మొత్తం 106 కిలోమీటర్ల మేర కొత్త లైన్‌ను గతంలోనే రైల్వే బోర్డు ఆమోదించింది. కానీ గతంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఈ ప్రాజెక్టును రైల్వేశాఖ పెండింగ్‌లో పెట్టింది. ఇటీవల టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్రంతో సిఎం చంద్రబాబు పలు దఫాలుగా జరిగిన చర్చల్లో ఈ రైల్వేలైనుకు పచ్చజెండా ఊపారు. 2024-25 బడ్జెట్‌లో కూడా ఈ లైనుకు ఆమోదం తెలిపారు. ఈ లైన్‌కు గుంటూరు, పల్నాడు, కష్ణ, ఖమ్మం జిల్లాల పరిధిలోని 1125 ఎకరాలు భూమి అవసరం అని అంచనా వేశారు. ఈ మేరకు భూసేకరణకు రూ.2500 కోట్ల ఖర్చవుతుందని తెలిసింది.

ఏయే గ్రామాల్లో ఎవరి భూమి తీసుకోవాలి. లైను వెళ్లే మార్గంలో ఏయే భూములు ఉన్నాయో ఇప్పటికే వివరాలు సేకరించారు.

గుంటూరు జిల్లా పరిధిలో 680 ఎకరాలు అవసరమని గుర్తించారు. ఈ కొత్త రైల్వేలైన్ విజయవాడ హైదరాబాద్ లైన్‌లో ఎర్రుపాలెం దగ్గర మొదలై అమరావతి మీదుగా గుంటూరు- విజయవాడ లైన్ ఃలోని నంబూరు వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి ఇటు చెన్నై, అటు హౌరా లైనుకు అనుసంధానం చేస్తారు. ఎర్రుపాలెం తర్వాత తొమ్మిది కొత్త స్టేషన్లను నిర్మాణాలు చేయనున్నారు. పెద్దాపురం, చిన్న రావుపాలెం, గొట్టుముక్కల, పరిటాల, కొత్తపేట, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావూరులో ఈ స్టేషన్లో నిర్మిస్తారు. వీటిలో వడ్డమాను వద్ద అమరావతి ప్రధాన రైల్వే స్టేషన్‌గా పరిగణిస్తున్నారు. వడ్డమాను మీదుగా బౌద్ధారామం అమరావతి-పెదకూరపాడుకు అనుసంధానం చేయడం ద్వారా గుంటూరు-బీబీనగర్ లైనుకు అనుసంధానం అవుతుంది. తద్వారా గుంటూరు-సికింద్రాబాద్‌తో లింక్ ఏర్పడుతుంది. సత్తెనపల్లి నుంచి నరసరావుపేటకు అనుసంధాన లైను ద్వారా గుంటూరు-గుంతకల్ లైన్‌కు అనుసంధానం జరుగుతోంది.



బండ్లమూడి గార్డెన్స్‌లో

హస్తకళా ఉత్సవం ప్రారంభం

8లో

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న డ్వాక్రా మహిళలు, రైతు సంఘం నాయకులు

5లో

పంట నీటిపాలయ్యింది.. ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి

భవనం కొలతలు పరిశీలిస్తున్న కమిషనర్ పి.శ్రీనివాసులు

నిబంధనలు మీరితే ఓసీ ఇవ్వం

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో బహుళంతస్తు భవనాలు నిబంధనల మేరకే నిర్మించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) జారీ చేయబోమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పి.శ్రీనివాసులు స్పష్టం చేశారు. శ్యామలా నగర్ మెయిన్ రోడ్‌లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకున్న భవనాన్ని కమిషనర్ గురువారం పరిశీలించి, సెట్‌బ్యాక్, రోడ్ కొలతలను తనిఖీ చేసి, తదుపరి అనుమతులకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్‌ప్రకారమే నిర్మాణాలు జరగాలని, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు తమ పరిధిలో అనధికార, ప్లాన్‌కి భిన్నంగా, జరిగే నిర్మాణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుని, ఉన్నతాధికారులకు నివేదికివ్వాలని ఆదేశించారు. ఎల్‌టిపిలు నూతనంగా బహుళ అంతస్తు భవనాలకు అనుమతుల కోసం ఆన్‌లైన్ ద్వారా డిపిఎంఎస్‌లో తప్పనిసరిగా నిర్దేశిత ధ్రువపత్రాలు దరఖాస్తు చేయాలని, లేకుంటే తదుపరి అనుమతుల జారీ నిలిపేస్తామని చెప్పారు. సెట్‌బ్యాక్ పోర్షన్‌లో, రోడ్ వైడెనింగ్ పోర్షన్‌లో నిర్మాణం చేసినా, నిర్ణీత ఎత్తు మించినా ఆక్యుపెన్సీ ఇవ్వబోమన్నారు. పరిశీలనలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ మురళి, టిపిఎస్ రిజ్వాన, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతిపై

విట్ యూనివర్సిటీ వద్ద ఆందోళన

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని విట్ యూనివర్సిటీలో ఈనెల 17న ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్యపై ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వర్సిటీ వద్ద గురువారం ఆందోళన చేపట్టారు. విద్యార్థిని గవిరినేని

2లో

యూనివర్సిటీ వద్ద ఆందోళన చేస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

విట్ యూనివర్సిటీ ఘటనపై విచారణ జరపాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గుంటూరు

విట్ యూనివర్సిటీలో విద్యార్థిని సాయిశ్రీయ మృతిపై సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ కోరారు. గురువారం బ్రాడీపేటలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకర్లతో కిరణ్ మాట్లాడుతూ విద్యార్థిని మృతికి యూనివర్సిటీ యాజమాన్యం బాధ్యత వహించి ఆమె కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రప్రభుత్వం విచారణ జరపాలన్నారు. మృతి చెందిన విద్యార్థిని తల్లిదండ్రులను ఇప్పటికీ యూనివర్సిటీ లోపలికి అనుమతించలేదన్నారు. అడ్డుకున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మృతురాలి తల్లిదండ్రులతో కూడా యాజమాన్యం మాట్లాడకపోవటం అన్యాయమన్నారు. యూనివర్సిటీలో ఇప్పటికైనా ప్రజాస్వామ్య వాతావరణాన్ని, స్వేచ్ఛను విద్యార్థులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు చదువుకునే యూనివర్సిటీలో ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్, సహాయక కార్యదర్శి యశ్వంత్ పాల్గొన్నారు.

దేవాదాయశాఖ డిసిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దేవాదాయ, ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌గా కె.బి.శ్రీనివాసరావు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిసిగా ఉన్న మహేంద్రరెడ్డి ఇటీవల బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శ్రీనివాసరావు డిసిగా నియమతులయ్యారు. గతంలో పెదకాకాని ఈవోగా పనిచేసిన శ్రీనివాసరావు జిల్లాలోని వివిధ ఆలయాల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. పదోన్నతిపై డిసిగా నియమించారు.

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌గా కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ డిప్యూటీ కమిషనర్‌గా కె.శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు గుంటూరులో పనిచేసిన బాబ్జిరావు విజయనగరం జిల్లా డిప్యూటీ కమిషనర్‌గా నియమితులయ్యారు. కె.శ్రీనివాసులు గతంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ సూపరింటెండెంట్‌గా, అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసి పదోన్నతిపై డిప్యూటీ కమిషనర్‌గా నియమితులయ్యారు.

పెండింగ్ కోర్టు కేసులపై జేసీ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో రెవిన్యూ శాఖకు సంబంధించి హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులపై జిల్లా సంయుక్త కలెక్టరు ఎ.భార్గవ్‌తేజ గురువారం కలెక్టరేట్‌లో తహసిల్దారులు, సెక్షన్ పర్యవేక్షకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేసీ పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించి, నిర్ణీత సమయంలో తగు చర్యలు తీసుకొని కౌంటర్ అఫిడవిట్లను కోర్టులో దాఖలు చేయాలన్నారు. ముఖ్యంగా భూములకు సంబంధించిన 22ఎ జాబితా తొలగింపు, అన్యాక్రాంతమైన భూముల విషయములో తగు చర్యలు వెంటనే తీసుకొని ప్రభుత్వానికి కలుగు న్యాయపరమైన ఇబ్బందులను తొలగించాలని సూచించారు. సమీక్షా సమావేశములో తెనాలి సబ్ కలెక్టరు, అలాగే స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, లీగల్ సెల్ వారు తదితరులు హాజరయ్యారు.

దాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - తెనాలి

ఓ కుటుంబం పై స్థానికులు దాడికి పాల్పడిన ఘటనపై పట్టణ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక నాజరు పేటకు చెందిన బి సుబ్బారావు, అతని అన్న నరసింహారావు, తల్లి రుక్మిణమ్మ దీర్ఘకాలికంగా హిందీ ప్రేమ మండలి సమీపంలోని కృష్ణ మందిరాన్ని నిర్వహిస్తున్నారు. మందిరానికి సంబంధించి గోడలు దెబ్బ తినడంతో దానికి మరమ్మతులు చేస్తున్న క్రమంలో స్థానికులు అడ్డుకొని వారిపై దాడి చేశారు. దాడిలో సుబ్బారావు, రమణమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ ఘటనలో రాజకీయ ప్రమేయం ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సిఉందని పోలీసులు తెలిపారు.

దిసనాయకె విజయంపై అవగాహన సంస్థ హర్షం

ప్రజాశక్తి - గుంటూరు

శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష నేత అమర కుమార దిశ నాయకె అనూహ్య విజయం పట్ల అవగాహన సంస్థ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.దిశ నాయకె ఘన విజయం ప్రపంచవ్యాప్తంగా వామపక్ష, అభ్యుదయ కాముకులకు ఆనందం కలిగిస్తుందన్నారు. శ్రీలంక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న సమయంలో నిర్వహించిన ఎన్నికలు కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది చెప్పారు. తమ దేశాన్ని అప్పుల సుడిగుండంలో నుంచి ఒడ్డున పడేయగలిగే అధ్యక్షుడిగా శ్రీలంక ప్రజలు దిశ నాయకెను ఎన్నుకున్నారని పేర్కొన్నారు. పేద కుటుంబంలో పుట్టిన ఆయన విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన ప్రజా సమస్యలపై పోరాడే 42 శాతం పైగా ఓటర్ల మద్దతు సాధించగలిగారని తెలిపారు. బడుగుల బతుకులు బాగు చేయగలరని దిశ నాయకె మీద శ్రీలంక ప్రజలు ఆశలు పెట్టుకున్నారని, ఎన్నికల హామీలు..శ్రీలంక ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన సమర్థవంతంగా ఎదుర్కొంటారని, ప్రజల సంక్షేమం కోసం పని చేస్తారని అవగాహన సంస్థ ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు కొండా శివరామిరెడ్డి పేర్కొన్నారు

స్వచ్ఛతా హి సేవాపై విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్వచ్ఛ గుంటూరు సాధనలో విద్యార్థుల భాగస్వామ్యం అభినందనీయమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఐటిసి బంగారు భవిష్యత్ సహకారంతో గుంటూరు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థులకు జరిగిన డ్రాయింగ్, వ్యాసరచన, నినాదాల పోటీలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2గాంధీ జయంతి వరకు గుంటూరు నగరంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. స్వచ్ఛ గుంటూరు సాధనకు జరుగుతున్న కృషిలో భావితరాలైన విద్యార్థులు కూడా భాగస్వాములు కావడం అభినందనీయన్నారు. కాలుష్యరహిత నగరం అంశంపై డ్రాయింగ్, వ్యాసరచన, పర్యావరణ పరిరక్షణపై నినాదాలు అంశాలపై జరిగిన పోటీల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. విద్యా సంస్థల్లో కూడా వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రంపై కూడా అవగాహన కల్పించాలని కోరారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ రామారావు, సమగ్ర శిక్ష ఏపిసి జి.విజయలక్ష్మి, పోటీల నోడల్ అధికారి తిరుపతిరెడ్డి, ఐటిసి బంగారు భవిష్యత్ ప్రతినిధులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను పరిశీలించిన కమిషనర్

పరిశుభ్రతకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. 49వ డివిజన్ వేలంగిని నగర్ కొండయ్య కాలనీ లో 'పశ్చిమ గుంటూరు - పరిశుభ్రత గుంటూరు' అనే నినాదంతో డివిజన్ మొత్తం డ్రైనేజీ, చెత్త తొలగింపు వంటి పారిశుధ్య కార్యక్రమానికి నగర మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శానిటరీ హెల్త్ డిపార్ట్మెంట్ మొత్తం పరిశుభ్రత లక్ష్యంగా పని చేస్తుందని 'మీతోనే నేను మీ వెంట నేను' అనే స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసుకొని శ్రీకారం చుట్టామని, పశ్చిమ గుంటూరు - పరిశుభ్ర గుంటూరు నినాదంతో 49 డివిజన్ మొత్తం పరిశుభ్రంగా చేయాలన్న లక్ష్యంతో కమిషనర్ మున్సిపల్ యంత్రాగంతో కలిసి పని చేస్తున్నామన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

స్వయం సహాయక సంఘాలకు రూ.7.14 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కు అందజేత

ప్రజాశక్తి- మాచర్ల

మహిళల ఆర్థిక స్వావలంబనకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కృషి చేస్తూ వస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపం లో సంక్షోభంలోనూ సంక్షేమం 100 రోజులలో అభివృద్ధికి రెక్కలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని 1090 స్వయం సహాయక సంఘ సభ్యులకు మంజూరైన రూ.7.14 కోట్ల చెక్కును సంఘ సభ్యులకు ఎమ్యెల్యే బ్రహ్మారెడ్డి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతు సామాజిక పెన్షన్లను రూపొందించింది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభద్రతాభావంలో మునిగిపోయారని, తమకు జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటించేందుకు సైతం జంకి పోయారంటే గత పాలకులు ఏ స్థాయిలో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు అర్థం చేసుకోవాలన్నారు. మాచర్ల నియోజకవర్గ ప్రజలు బానిస సంకెళ్ల నుండి విముక్తి కొరకు ఉవ్వెత్తున పోరాటాలు చేసి మంచి మెజారిటీతో గెలుపొందించి తనపై బాధ్యత పెట్టారని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరించి వారి గౌరవానికి భంగం వాటిల్లకుండా వారి సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, టిడిపి సీనియర్ నాయకులు పంగులూరి పుల్లయ్య, యాగంటి మల్లిఖార్జునరావు, షేక్ మదార్‌సాహెబ్, సూరె యలమంద, ఎనుముల కేశవరెడ్డి, మద్దిగపు వెంకట్రామిరెడ్డి, కంబంపాటి అనీల్ కుమార్ మున్సిపల్ కమీషనర్, అధికారులు, మెప్మా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విట్ యూనివర్సిటీ విసి కోటా రెడ్డి తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

విట్ యూనివర్సిటీ వద్ద ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

సాయి శ్రీయ ఉరేసుకున్న ఘటనపై మృతురాలి తల్లి మంజుల యూనివర్సిటీ యాజమాన్యంతో మాట్లాడాలని బుధవారం ప్రయత్నించారు. ఇందుకు యూనివర్సిటీ యాజమాన్యం అంగీకరించక పోవడంతో గురువారం ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు కెశివారెడ్డి, బి.నాసర్ జీ, ఇతర కార్యకర్తలు వర్సిటీ వద్ద ఆందోళనకు దిగారు. వారిని యూనివర్సిటీ సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయతించగా కొంతమంది నాయకులు వారిని తోసుకుని ముందుకెళ్లడంతో ఉద్రిక్తత తలెత్తింది.

వర్సిటీకి వచ్చిన ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

మృతురాలి తల్లిని లోపలికి రానీయకుండా అడ్డుకుంటున్న యూనివర్సిటీ యాజమాన్యం తీరుపై ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులతో కలిసి యూనివర్సిటీలోకి వెళుతుండగా సెక్యూరిటీ గార్డులు అభ్యంతరం చెప్పినా లోపలికి వెళ్లారు. విద్యార్థిని మృతిపై ఎందుకు విచారణ జరపడం లేదని వీసీ కోటారెడ్డిని ప్రశ్నించారు. యాజమాన్యం తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మృతురాలి తల్లి, బంధువులు, యూనివర్సిటీ యాజమాన్యంతో చర్చించారు. మృతిపై విచారణ జరిపి తగు న్యాయం చేయాలని సూచించారు.

చికిత్సలో ఫార్మాసిస్ట్‌ల పాత్ర కీలకం

ఆరోగ్య విస్తరణాధికారి శిఖా శాంసన్

ప్రజాశక్తి - క్రోసూరు

వైద్యులు రాసిన మందులను అర్థం చేసుకొని సరియైన మందులను వ్యాధిగ్రస్తులకు ఇవ్వడంలో రోగి చికిత్సలో ఫార్మాసిస్ట్‌ల పాత్ర కీలకమని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. ప్రపంచ ఫార్మాసిస్ట్ ల దినోత్సవం సందర్భంగా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మాసిస్ట్‌గా పనిచేస్తున్న ఫాతిమాను పీహెచ్సీ సిబ్బంది బొకె తో బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా శిఖా శాంసన్ మాట్లాడుతూ హాస్పిటల్ కమ్యూనిటీ పరిశ్రమ పరిశోధన, బోధన, ఔషధ నియంత్రణ శాఖ వంటి భిన్న రూపాలలో ఫార్మసిస్టులు ప్రజలకు

సేవలు అందిస్తున్నారన్నారు. కోవిడ్ 19 సమయంలో ముందు వరుసలో ఉండి ఆరోగ్య సంక్షోభాలు అధిగమించటానికి తోడ్పడిన విషయం అందరికీ తెలుసు అన్నారు . కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు జ్యోతి, స్టాఫ్ నర్స్ రాణి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ రావు, ఆరోగ్య కార్యకర్త లు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కాలనీలో ఆక్రమణలు తొలగించండి

ప్రజాశక్తి- మాచర్ల రూలర్ : మాచర్ల పట్టణ శివారు మండాది రోడ్డు పక్కనే ఉన్న విశ్వబ్రహ్మణ కాలనీలో ఆక్రమణలు తొలగించాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సంబోజు వేణు,శ్రీనివాసాచారి, సీహెచ్ వెంకటేశ్వర్లు ఎమ్యెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి గురువారం వినతి పత్రం అందించారు. విశ్వబ్రాహ్మణులకు 40 ఇళ్ళ పట్టాలు ఇచ్చారని, ఇటివల హైవే నిర్మాణం జరటంతో కొన్ని ప్లాట్లు రోడ్డు కింద పోయాయని, ఇదే అదునుగా కొంత మంది దురాక్రమ దారులు కాలనీ లోని స్థలాలు ఆక్రమణలు చేస్తున్నారని, తొలగించాలని ఎమ్యెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. తగిన న్యాయం చేస్తానని ఎమ్యెల్యే వారికి హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు.

నట నిఘంటువు అక్కినేని నాగేశ్వరరావు

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో అక్కినేని శత జయంతి వేడుకలు

ప్రజాశక్తి - గుంటూరు : నట నిఘంటువు అక్కినేని నాగేశ్వరరావు అని ప్రముఖ సినీ రంగ విశ్లేషకులు ఎ. అమరా చారి కొనియాడారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఒక శిఖరం లాంటి నటుడు అక్కినేని నాగేశ్వరరావు అని ప్రశంసించారు. 90 వసంతాల జీవితంలో 70 వసంతాలు అభినయ కళకు అర్పించిన అరుదైన నటుడని అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో అవగాహన ఆరోగ్య సభ బృంద సభ్యుల ఆధ్వర్యంలో అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అక్కినేని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్లేషకులు అమరా చారి మాట్లాడుతూ అనంత శూన్యం నుంచి ప్రారంభమైనప్పటి తనలో ఇముడ్చుకున్న మహా మనిషి అక్కినేని అని కొనియాడారు. తెలుగు అక్షరమాల లో మొదటి అక్షరం తో మొదలైన ఆయన పేరు మిగిలిన అక్షరాలు ధైర్యాన్ని ఇవ్వటమే కాకుండా ఆయన జీవితాన్ని ఒక అందమైన కావ్యంగా దిద్దడం తో పాటు మహానటుడు నిలబెట్టిందన్నారు. సంగీత విద్వాంసులు వి ఎస్ ఎన్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ అక్కినేని వాల్మీకి, తుకారం, తెనాలి రామకష్ణ, జయదేవుడు వంటి విభిన్న పాత్రలు పోషించి తనకు తానే సాటి అని అనిపించుకుంటారన్నారు. కార్యక్రమంలో గాయనీ, గాయకులు రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, పింగళి భాగ్యలక్ష్మి, వెంకటేశ్వరరావు అక్కినేని సినిమాలోని పాటలు పాడి ఆలపించారు.

న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

న్యాయవాదులపై ఉక్కు పాదం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తేవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టులోని న్యాయదేవత విగ్రహం ఎదుట గురువారం నిరసన తెలిపారు. రెండ్రోజులపాటు విధులను బహిష్కరిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కె.అనీల్ ప్రకటించారు. కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.వేణుగోపాల్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.రవి, పి.వెంకట కోటయ్య, చినసత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వరావు, బి.లక్ష్మీచెన్నయ్య, కె.నాగవెంకట హరిబాబు, జె.విజయ్‌కుమార్, జె.శేషయ్య పాల్గొన్నారు.

సుద్దపల్లి, శలపాడులో పొలంపిలుస్తోంది

ప్రజాశక్తి చేబ్రోలు

చేబ్రోలు మండలములోని సుద్దపల్లి, శలపాడు గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ పశు శాఖ సంయుక్తంగా గురువారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస నాయక్, పాడి పంటపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకట రామ రాజు ఏఈ .ఓ.సునీత , గ్రామ వ్యవసాయ సహాయకులు లు రాకేష్, వాసవి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

చోరీ కేసుల్లో 10 మంది అరెస్టు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జల్సాలకు డబ్బుల కోసం చోరీలకు పాల్పడతున్న ముఠాలను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి రూ.25 లక్షలకుపైగా విలువ చేసే కార్లు, విద్యుత్ మోటార్లు, కాపర్ వైర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నరసరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు గురువారం వెల్లడించారు. నల్లమోతు శామ్యూలు, పాకనాటి శివలక్ష్మయ్య, పాకనాటి గోపి, బండారు గోపి, రాచమంటి శ్రీనివాసరావు, నాగబోయిన శ్రీనివాసరావు, గుంజి ప్రేమ్ కుమార్‌ను కాపర్‌వైర్ల చోరీ కేసులో మద్దిరాల వద్ద అరెస్టు చేశారు. వీరి నుండి రూ.5.85 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఊసా మణికంఠ, అన్నపురెడ్డి బ్రహ్మాకార్తికేయ, పిల్లి కిరణ్‌కుమార్ రెండు కార్లను చోరీ చేసిన కేసుల్లో నిందితులు కాగా వీరిని చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బానాయుడు మండలంలోని మురికిపూడి గ్రామ పరిధిలోని పిఎస్ 5 రెస్టారెంట్ వద్ద గురువారం అరెస్టు చేశారు. వారి నుండి రూ.19.60 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుల అరెస్టులో ప్రతిభ చూపిన సిఐతోపాటు ఎస్ఐ అనిల్ కుమార్, ఎఎస్ఐ రోషిబాబు, రవిచంద్ర, ఇర్మియ, అశోక్, శ్రీకాంత్‌ను డీఎస్పీ అభినందించారు.

సమస్యలపై మున్సిపల్ కార్మికుల ధర్నా, వినతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న మున్సిపల్ కార్మికులు, నాయకులు

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం కమిషనర్ పి.శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనె, యూనిఫామ్, చెప్పులు వెంటనే ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న రెండు నెలల హెల్త్ అలవెన్స్ జమ చేయాలని కోరారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రావాల్సిన పరిహారాన్ని వెంటనే ఇవ్వాలని, కరోనా సమయం నుండి పనిచేస్తున్న టి.ఎల్.ఎఫ్ కార్మికులను, ఎన్ఎంఆర్‌లను ఆప్కాస్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. పండగ సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, విజయవాడ వరద సమయంలో పనిచేసిన కార్మికులకు ఒక నెల వేతనం అదనంగా ఇవ్వాలని, పనిముట్లు, పుస్కాట్లను రిపేర్ చేయించాలని కోరారు. తన పరిధిలోని సమస్యల పరిష్కారానికి కమిషనర్ హామీనిచ్చారు. మిగతా అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు ఎం.ప్రతాప్, బి.రామారావు, కె.ఎల్లమంద, మార్తమ్మ, మేరీ, ఆర్.శ్రీను, వినోద్, జి.నాగేశ్వరరావు, ఎ.శ్రీను, అనుష, మణి, అరుణ పాల్గొన్నారు.

రహదారుల ఆక్రమణలపై తహశీల్దార్ ఆగ్రహం

ప్రజాశక్తి - పెదకూరపాడు

రహదారులు, కాల్వలు. ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తహశీల్దార్ ఎం.దానియేలు అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం, ఎస్సీ శ్మశాన వాటికలకు వెళ్లే రహదారుల్లో ప్లాస్టిక్ వ్యర్ధాలు, ఇనుము తుక్కుగా మార్చే వ్యాపారం చేస్తూ రహదారుల పైకి చొరబడటంతో అ మార్గంలో వెళ్లేందుకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని, పాఠశాలలో కళాశాలలు, ఆస్పత్రికి వెళ్లే వారు దుర్వాసనతో ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తోందని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో తహశీల్దార్ గురువారం పరిశీలించారు. రహదారిపై కాకుండా మరోచోట వ్యాపారం నిర్వహించుకోవాలని సూచించారు. వ్యర్థాలు దిబ్బలను తక్షణం తొలగించేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. పరిశీలనలో సర్పంచ్ గుడిపూడి రాజు, కార్యదర్శి సుధారాణి పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 48,476
మిర్చి ఎగుమతి	: 52,372
మిర్చి నిల్వ	: 22,478

మిర్చి ధరలు

రూపాయలలో

334	8,000 - 16,800
నెం.5	9,000 - 14,500
273	13,500 - 14,000
341	9,000 - 15,700
4884	13,000 - 15,000
నాన్ ఎసి	
తేజ	8,800 - 18,800
బడిగి	9,000 - 16,500
దేవనూరు డీలక్స్	9,000 - 15,500
తాలుకాయలు	5,500 - 11,500
ఎసి	
334	8,500 - 16,500
నెం.5	10,000 - 15,000
273	11,000 - 14,000
341	9,000 - 17,500
4884	10,000 - 10,000
తేజ	9,000 - 18,600
బడిగి	9,000 - 15,500
దేవనూరు డీలక్స్	10,500 - 16,000
తాలుకాయలు	5,800 - 10,500

పాస్‌పోర్టు పోయినది

గుంటూరు జిల్లా తాడికొండ మండలం, మొతడక గ్రామస్తుడునైన గుమ్మడిదల వేణుగోపాలకృష్ణ అను నేను ఈ నెల 25 తేదీన మా గ్రామం నుండి బైక్ పైన కాంతేరు వెళు చుండగా చేతి సంచి మార్గమధ్యలో పోయినది.చేతి సంచిలో ఉన్న నా పాస్పోర్ట్ పోయినది. పాస్‌పోర్టు నెం. **M9072288**. ఎంత వెదికినా దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు అందించగలరు.

గుమ్మడిదల వేణుగోపాలకృష్ణ,
డి.నెం.7-116, మొతడక,
తాడికొండ మండలం గుంటూరు జిల్లా.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం: 238/2021

తవనం క్రిష్టారెడ్డి ...... వాది
వర్సెస్
మందడి శివనారాయణ ..... ప్రతివాది

టు,
మందడి శివనారాయణ,
తండ్రి: రామకోటయ్య, ఉద్యోగి,
పని చేయు శాఖ: డి.డబ్ల్యు.ఎం.ఎ.,
అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్,
నివాసం: డోర్ నెం: 102, శివాజ్ నగర్
1వ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం: లక్ష్మిపురం,
గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.

పైన తెలిపిన ఓ.ఎస్.238/2021 నందు ప్రతివాది అయినటువంటి మందడి శివనారాయణపై, పైకోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయిననూ ప్రతివాది కోర్టుకు హాజరు కాలేదు. దరిమిలా పై కేసును 03-10-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట నీవుగానీ, నీ తరపు లాయరు గారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 03-10-2024

మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, సీనియర్ డివిజన్, నర్సరావుపేట.
ఎ.ఎస్.నెం. 228/2024

అప్పిలెంటు: సవాని వెంకటేశ్వర్లు
తండ్రి : వెంకటస్వామి
వర్సెస్
రెస్పాండెంటు : చెన్నుపాటి నారాయణరావు, తండ్రి : ఎరుకలయ్య చౌదరి, డోర్ నెం. 13-4-69/107, శ్రీనివాసనగర్, నర్సరావుపేట, పల్నాడుజిల్లా.

మా క్లయింటు దాఖలు చేసిన పై నెంబరు అప్పీలు గౌరవనీయులు పై కోర్టువారి ఎదుట పెండింగ్‌లో కలదు. పై నెంబరు అప్పీలులో శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు అనేక పర్యాయములు నోటీసుల నిమిత్తం ప్రాసెస్ చెల్లించి నోటీసులు పంపినప్పటికీ, అట్టి నోటీసులను తీసుకొనకుండా, కోర్టువారి ఉత్తర్వులను ఖాతరు చేయనందున, శ్రీ కోర్టువారి ఆదేశానుసారం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది. పై నెంబరు అప్పీలు 228/2024 ది. 21-10-2024 తేదీకి వాయిదా వున్నది. ఆ రోజు అనగా ది. 21-10-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ యొక్క ప్లీడరుగారి ద్వారా గానీ మీకున్న అభ్యంతరములు తెలియపర్చుకో వలసినదిగా కోర్టువారు ఈ ప్రకటన జారీ చేసినారు.

వాయిదాతేది :ది. 21-10-2024

ఇట్లు
కట్టా నారపరెడ్డి,
అడ్వకేటు,
పాతూరు, నర్సరావుపేట.
సెల్ నెం : 94405 77926,
8309088434

IN THE COURT OF THE 1ST ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION)
TENALI
O.S. NO. 312/2021

Between :
Amilineni Radha Devi .... Plaintiff
And
Yalavarthi Purnakumar & Others ...
.... Defendants

To,
యలవర్తి అలివేలు మంగమ్మ, భర్త : గోపిచంద్ (లేటు), డోర్ నెం. 20-5-2ఎ, రామలింగేశ్వరపేట, తెనాలి, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాను యలవర్తి వెంకట కృష్ణ ప్రసాద్ (లేటు), తండ్రి : గోపీచంద్ (లేటు) గారు వాది పేరిట వ్రాయించి ఇచ్చిన ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తంగా వారి వారసుల యొక్క చేతిలో గల వారి ఎస్టేట్ పై డిక్రీ నిమిత్తం దాఖలు చేసియున్నారు. పలుమార్లు కోర్టు వారు మీకు కోర్టుద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా సమన్లు జారీ చేసినప్పటికినీ మీరు తీసుకోకుండా కాలయాపన చేసియున్నారు. ది. 21-10-2024న పై నెంబరు దావా వాయిదా అయివున్నది. కావున ది. 21-10-2024న ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ప్రత్యుత్తరం ఇవ్వని యెడల సదరు దావాను మీ పరోక్షంలో విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : ది.21-10-2024

బి.విజయకుమార్,
జి.కృష్ణ,
న్యాయవాదులు, తెనాలి.
సెల్ నెం.: 9010201029, 9347656300

పబ్లిక్ నోటీసు
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC-CS/006/2015,
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABC-CS, # D. No. 12-1-16/A, Beside UBI, Prakash Nagar, Narasaraopet, Palnadu Dist, AP-522601, Ph:08647-231005.

ఈ ప్రకటనలోని వారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి సొసైటీ నందు తనఖా పెట్టి, అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్తి తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా సొసైటీకి తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
	Mr. Muttanapalli Siva Krishna Prasad S/o: Muttanapalli Venkateswara Rao GL No : 31772 Mobile No : 9848480009/9182855440 Mrs : Muttanapalli Vijaya Lakshmi W/o : Muttanapalli Siva Krishna Prasad GL No : 32172 Mobile No : 9290464205	The property an extent of 145.16 Sq. Yards of house site long with RCC roofed ground floor building therein, in RS No. 1790/1, Ward No.9, Dr.No.12-11-26/1, Asst. No. 1024008543, Near Tilak School, Prakash Nagar, Narasarao pet and Municipality Palnadu District - 522413. **Value : Rs. 74.73 Lacs**

Narasaraopet
Dt. 27/09/2024

Sd/- K RAMAKORESWARA RAO
Branch Manager
9281400350/9294450350

మహారాజశ్రీ తెనాలి అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి. నెం.48/2022

బిట్వీన్ :
ఉప్పలపాటి అరుణకుమారి .....పిటీషనరు
మరియు
కొటారు వెంకట గోపాలరావు .... రెస్పాండెంట్ నెం.1

టు :
కొటారు వెంకట గోపాలరావు
(పిటీషనరు / రెస్పాండెంట్ నెం.1)
S/O.సుబ్బారావు, నివాసము : డోర్ నెం.22-5-50, కొత్తపేట, తెనాలి - 522201.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 18.10.2024వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు తేదీన మీరు పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30లకు స్వయముగా గాని, వకీలుద్వారా గాని హాజరై ఆక్షేపణలను తెలువగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

// కోర్టువారి ఉత్తర్వులననుసరించి//
వాయిదా తేది : 18.10.2024

విజయవాడ, **ఇట్లు**
ది.26.09.2024 **కె.వకుళాదేవి,**
న్యాయవాది,
వణుకూరు, పెనమలూరు మండలం.
కృష్ణాజిల్లా,
సెల్ నెం. 9392922017.

మహారాజ శ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
O.S NO. 193/2018

బిట్వీన్
తాటి నాగేశ్వరరావు మరియువగైరాలు .... వాది
VS
తాటి వసుందర దేవి మరియు వగైరాలు
..... ప్రతివాదులు

To,
D2) తాటి రాధిక రాణి తండ్రి లేట్ మల్లికార్జునరావు
D3) తాటి రాజేష్ తండ్రి లేట్ మల్లికార్జునరావు
D4)తాటి సుధారాణి తండ్రి లేట్ మల్లికార్జునరావు
R/o డోర్‌నెం.12-8-17, కొత్తపేట, వడ్డరి వారి బజార్, గుంటూరు సిటీ మరియు మండలం, గుంటూరు జిల్లా

పై నెంబరు గల దావా లో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తము ది 30-09-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టు లో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియ జేయడమైనది .

కోర్టు వారి ఉత్తర్వులమేరకు
వాయిదా తేదీ. 30.09.2024

శ్రీ వై. యస్.సూర్యనారాయణ,
వాది తరుపు న్యాయవాది,
గుంటూరు.
సెల్ :9948191003

మాట్లాడుతున్న పల్నాడు జెసి సూరజ్ గనోరే

రైతులకు నష్టపరిహారంపై జెసి విచారణ

ప్రజాశక్తి - నకరికల్లు

నకరికల్లు- వాడరేవు రాష్ట్ర రహదారి167ఎ భూసేకరణలో భాగంగా బాధిత రైతులకు నష్టపరిహారంపై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ఆధ్వర్యంలో గురువారం విచారణ చేపట్టారు. మండల పరిధిలోని చల్లగుండ్ల గ్రామ పరిధిలో 166 మంది రైతుల 46.17 ఎకరాలు, రూపెనగుంట్ల గ్రామ పరిధిలో 4.75 ఎకరాలు భూమి కోల్పోతున్నారని తెలిపారు. అయితే తమవి విలువైన భూములని, ప్రభుత్వం అందజేసే నష్టపరిహారం సరిపోదని రైతులు చెప్పారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని జెసి బదులిచ్చారు. 2011-12లో అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వలేదని గ్రామస్తులు ఈ సందర్భంగా జెసికి విన్నవించగా దీనిపైనా విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామని జెసి చెప్పారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఆర్డీవో మురళీకృష్ణ, నేషనల్ హైవే అసిస్టెంట్ ఇంజినీర్ ప్రకాష్, తహశీల్దార్ కె.పుల్లారావు, వీఆర్వో యువరాజు పాల్గొన్నారు.

29న సీతారాం ఏచూరి సంస్మరణ సభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ 29న పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తామని పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ గురువారం తెలిపారు. సభకు ముఖ్య అతిధిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.గఫూర్ ప్రధాన వక్తగా హాజరవుతారని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి మోహిద్దీన్ బాషా పాల్గొంటారని తెలిపారు.

క్రోసూరులో రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి - క్రోసూరు

యువతకు ఉపాధి కల్పన కోసం శనివారం స్థానిక పాలిటెక్నిక్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్ అధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తామని పల్నాడు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి కె.సంజీవరావు గురువారం తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవాలని సూచించారు. జాబ్ మేళాకు సుమారు 5 కంపెనీలు హాజరవుతాయని, ఎంపికైన వారికి విద్యార్హతను ఆధారంగా రూ.10 వేల నుండి రూ.35 వేల వరకూ జీతం లభిస్తుందని చెప్పారు. పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసి, పీజీ చదివిన 18-35 ఏళ్ల వారు తమ బయోడేటా, ధ్రువపత్రాలు, పాస్‌పోర్టు ఫొటోలతో హాజరవ్వాలని సూచించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ ఎంపికలు ఉంటాయని, వివరాల కోసం బి.అంజిరెడ్డి : 9494986164, ఇ.రామ కృష్ణారెడ్డి : 8074393466 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని, https://skilluniverse.apssdc.in వెబ్ సైట్‌లోనూ నమోదు చేసుకోవచ్చని సూచించారు.

పాఠశాలల్లో ఉత్సాహంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో స్కూల్ గేమ్స్ అండర్-14, 17, 19 బాలబాలికల సెపక్ తక్రా, అండర్-19 రగ్బీ బాలబాలికల జిల్లా జట్ల ఎంపికలు మండలంలోని నందిగామ జెడ్‌పి పాఠశాలలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షులు వడ్డెంపూడి పవన్ కుమార్ హాజరయ్యారు. ఎంపికలకు ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలలు, కళాశాల నుంచి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికల ప్రక్రియను అండర్-19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి.నరసింహారావు, సహాయ కార్యదర్శి సి.హెచ్.పద్మాకరరావు పర్యవేక్షించారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే 68వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్.పిచ్చయ్య తెలిపారు

అండర్ -19 బాలుర రగ్బీ జిల్లా జట్టు

వి.పవన్ కుమార్, పి.పవన్‌కృష్ణ, ఇ.ప్రదీప్, జి.మనోజ్ కుమార్, ఎం.నాగరాజు, షేక్ జాస్వీర్, పి.సాయిగణేష్, కె.దుర్గాప్రసాద్, కె.భాను, షేక్ రియాజ్, షేక్ మహమ్మద్ రియాజ్, కె.వి.ఎస్ ఫణీంద్ర, పి.శ్రీకాంత్, ఎన్.రవితేజ.

అండర్-19 బాలికల రగ్బీ జట్టు

జె. రోజ్‌మేరీ, జి.శ్రీలక్ష్మి, టి.ప్రవల్లిక, ఎం. పుష్పలత, పి.కోమలి, సిహెచ్. అలేఖ్య, షేక్ జస్మా ఫర్విన్, ఎం.నాగమణి, జి.సౌమ్య, ఎ.త్రివేణి, జె.దేవి, షేక్ సల్మా, కె.ప్రవల్లిక, బి.అఖిల, జి.సుచరిత

అండర్ -14 బాలుర సెపక్ తక్రా జట్టు

ఎం. మనోహర్, ఆర్.సంతోష్ కుమార్, టి.మనోహర్‌బాబు, షేక్ మహమ్మద్ తౌషిఫ్, బి.కార్తిక్

అండర్ -14 బాలికల సెపక్ తక్రా జట్టు

పి. గాయత్రి, కె.గీతిక, డి.అక్షయ, ఎం.హర్షిణి, బి.ప్రగతి

అండర్ -17 బాలుర సెపక్ తక్రా జట్టు

పి. శౌరి కిరణ్, పి.గోపీచంద్, బి.అనిల్ కుమార్, ఎం.ప్రభుదాసు, ఎం.లోకేష్

అండర్ -17 బాలికల సెపక్ తక్రా జట్టు

ఎం.నాగలక్ష్మి, ఎ.మానస, కె.కీర్తన, బి.మోక్ష సాధని, బి.సాత్విక

అండర్ -19 బాలుర సెపక్ తక్రా జట్టు

కె.శ్రీనాథ్, జి.హర్ష, వై.ప్రభుదాస్, కె. విజయచోళుడు, బి.నాని

అండర్ -19 బాలికల సెపక్ తక్రా జట్టు

టి.యామిని, కె.బ్లెస్సీ, వి.మౌనిక, వి.భావన శ్రీ కుమారి, ఒ.దీవెన.

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడల్లో భాగంగా నియోజకవర్గస్థాయి పోటీలను స్థానిక జెడ్‌పి పాఠశాలలో గురువారం నిర్వహించారు. నియోజకవర్గంలోని అచ్చంపేట, క్రోసూరు, అమరావతి, పెదకూరపాడు, బెల్లంకొండ మండలాల నుండి బ్యాడ్మింటన్, చెస్ క్రీడాంశాల్లో 150 మంది క్రీడాకారులు పాల్గొనగా పోటీలను హెచ్ఎం కె.వి రమణ, జీఆర్‌సికె డైరెక్టర్ రాము ప్రారంభించి మాట్లాడారు. 27వ తేదీన అచ్చంపేట జెడ్‌పి పాఠశాలలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ, వాలీబాల్ జట్ల ఎంపిక ఉంటుందని నియోజకవర్గ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సిహెచ్.వి.నాగరాజు తెలిపారు. జీఆర్‌సికె ప్రిన్సిపాల్ కవిత, సాంబశివరావు, రాధాకృష్ణ, మురళీధర్, పూర్ణ, జి.సాంబశివరావు, నాగమణి పాల్గొన్నారు.

పలు క్రీడాంశాల్లో జిల్లాజట్ల ఎంపిక

ప్రజాశక్తి - క్రోసూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గం స్థాయి క్రీగా పోటీల్లో జై భారత్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ టి.జైనేంద్రరెడ్డి గురువారం తెలిపారు. చెస్ అండర్-14 విభాగంలో 8వ తరగతి విద్యార్థి షేక్ ఆరిఫ్ ప్రథమ స్థానం, అండర్-17 విభాగంలో 9వ తరగతి విద్యార్థి జి.తులసి శ్రీ చైతన్య ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాకి ఎంపికయ్యారన్నారు. రన్నింగ్ 400 మీటర్ల రిలేలో అండర్-14 విభాగంలో 6వ తరగతి విద్యార్థి కె.సిద్ధార్థ జిల్లాస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులతోపాటు వీరికి శిక్షణిచ్చిన పిఇటిలు జె.రాజు, సిహెచ్ సతీష్‌ను అభినందించారు.

పెట్టుబడి సాయం కోసం రైతుసంఘం ధర్నా

ప్రజాశక్తి-ముప్పాళ్ల : అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు సత్వరమే పెట్టుబడి సాయం అందించాలని రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతులు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేసి తహశీల్దార్ భవానీ శంకర్‌కు వినతిపత్రం ఇచ్చారు. బాలకృష్ణ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ముగింపు దశకు వస్తున్నా ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకోలేదన్నారు. కౌల్దార్లకు గుర్తింపు కార్డులతోపాటు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని, పథకాలను వర్తింపజేయాలని కోరారు. ఉచిత పంటల బీమా పథకం అమలు చేసి రూ.రెండు లక్షల వరకు పంట రుణాలు రద్దు చేయాలన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు తెచ్చి జీవో 22ను రద్దు చేయాలన్నారు. ఇటీవల వర్షాలను పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం.వెంకటరెడ్డి, కె.సాంబశివరావు, జి.జాలయ్య, కె.ప్రభా కర్, టి.అమరలింగేశ్వరరావు,

సిహెచ్.నాగమల్లేశ్వరరావు, టి.వెంకటేశ్వరరావు, టి.బ్రహ్మ య్య, పెద్దిరెడ్డి, జాన్‌పీరా, ఏడుకొండలు, జగన్మోహన్‌రెడ్డి, ఎన్.సాంబశివరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

చరిత్రే మన భవిష్యత్తుకు పునాది

‘మాచర్ల వరద 1964’ పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

చరిత్రలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటా భవిష్యత్తుకు పునాది వేసుకోవాలంటే రచయితల పుస్తకాలే ఆధారమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సీనియర్ జర్నలిస్టు, రచయిత పావులూరి సతీష్ బాబు రచించిన ‘మాచర్ల వరద 1964’ పుస్తకాన్ని వాసవి క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణవేణి జూనియర్ కాలేజీలో ఎమ్మెల్యే గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి విశ్రాంత జిల్లా ఉప ఉపవిద్యాశాఖాధికారి గాదె రామకృష్ణారావు అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రను వెలికితీసి పుస్తకాలు రాసే వారు నేటి తరంలో తక్కువైపోయారని, నేటి విద్యార్థులు కూడా సైన్సు, మ్యాథ్స్ సబ్జెక్టులు చదువుతున్నారే కాని, చరిత్ర సబ్జెక్టు చదవటం లేదని అన్నారు. ఇటువంటి సమయంలో మరుగున పడిన మన పల్నాడు చరిత్రకు అక్షరరూపం ఇచ్చి పుస్తకాలు రాస్తున్న పావులూరి సతీష్‌బాబు అభినందనీయులని అన్నారు. సతీష్ ఇప్పటికే మూడు పుస్తకాలు రచించారని, సరిగ్గా 60 ఏళ్ల కిందట మన మాచర్ల మహా జలప్రళయానికి గురైందని పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని చెప్పారు. మాచర్లకు వరద ఎప్పుడు వచ్చింది, ఎలా వచ్చింది, వరదకు ప్రధాన కారణమేమిటి, ఆనాటి ఫొటోలు, వరద వలన జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం ఎంత అనే వివరాలను ఎంతో వ్యయ ప్రయాసలతో సతీష్ సేకరించి పుస్తకంలో పొందుపర్చారని తెలిపారు. గాదె రామకృష్ణారావు మాట్లాడుతూ 4-5 వేల ఏళ్ల క్రితం పల్నాడు ప్రాంతంలో నివసించిన ఆదిమానవుల ఆవాస ప్రాంతాలు, గృహాల్లో వారు వేసిన చిత్రాలు, వారి సమాదులు, నిలువురాళ్ల (మెన్హర్)ను సతీష్‌బాబు గుర్తించి పత్రికల్లో ప్రచురించటం ద్వారా మన మన పూర్వీకుల చరిత్రను తెలియజేశారన్నారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్త పురస్కార గ్రహీత చంద్రమౌళి రామనాథశర్మ మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని ముందుగా చదివి, ముందు మాట రాసానని అన్నారు. సతీష్‌బాబు ఆనాడు జరిగిన మాచర్ల జలప్రళయంను చూసిన నేటికి జీవించి ఉన్నవారి అనుభవాలను, ఆనాటి పత్రికల్లో వచ్చి వార్తల ఆధారాలతో పుస్తకం రాయటం మెచ్చదగిందన్నారు. ఆ రోజుల్లో చాలా కాలం పాటు రైళ్లలో మాచర్ల వరదలపై హృదయవిదారకంగా పాటలుపాడుతూ యాచన చేసేవారని తెలిపారు. పుస్తక రచయిత పాలులూరి సతీష్‌బాబును, రామనాథ శర్మ, గాదె రామకృష్ణారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, కళాశాల ప్రిన్సిపల్ వె.వెంకట్రామయ్యను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, టిడిపి సీనియర్ నాయకులు పి.పుల్లయ్య, విశ్రాంత ఎంఇఒ వి.నాగయ్య, జర్నలిస్టు యూనియన్ నాయకులు వి.మురళి, జి.శ్రీనివాసరావు, టి.సాంబశివరావు, యు.రమేష్, కె.ఆదినారాయణ, టిడిపి నాయకులు వై.కేశవరెడ్డి, ఎస్.యలమంద, షేక్ మదార్‌సాహెబ్, ఎం.చిన వెంకట్రామిరెడ్డి, కె.అనిల్ కుమార్, కె.సైదయ్య, ఎస్.వేణు, షేక్ ఆన్వర్‌బాషా, జనసేన చినలాలు, బిజెపి నాయకులు యేచూరి సురేష్, వాసవి క్లబ్ ప్రతినిధులు పి.నరసింహారావు, సిహెచ్.సత్యనారాయణ, జి.రాధక్రిష్ణ పాల్గొన్నారు.


తాడికొండలో

కాజలో


వెలవర్తిపాడులో

పంట నీటిపాలయ్యింది.. ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి

ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నాలో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

ప్రజాశక్తి - కొల్లిపర

కృష్ణానది వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన అన్నవరపు లంక, బొమ్మ వానిపాలెం గ్రామాలకు చెందిన రైతు, కౌలు రైతులకు వెంటనే నష్టపరిహారం అందజేయాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, ఎం హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని గురువారం కొల్లిపర తహశీల్దార్ ఎంపిడిఒ కార్యాలయం వద్ద రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అధ్యక్షతన ధర్నాలు వి కృష్ణయ్య ప్రసంగిఁచారు. వరదలతో నష్టపోయిన మాగాణీ రైతుకు ఎకరాకు రూ.10వేలు, వాణిజ్యపంటలకు రూ.14వేలు నష్టపరిహారం ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ఉద్యాన పంటలు అరటి, కంద, పసుపు, కూరగాయ, తమలపాకు తోటలకు పంటను బట్టి ఎకరాకు రూ.50వేల నుండి లక్షన్నర వరకు, అరటి కంద పసుపు కూరగాయ తోటలకు తమలపాకు మాగాణీకి ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు వ్యవసాయ సంబంధిత విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు తెచ్చిన జీవో నెంబర్ 22ను వెంటనే రద్దు చేయాలన్నారు. 2023 సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లో తుపాను కారణంగా నష్టపోయిన రైతు కౌలు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ రైతులు, కౌలురైతులకు పెట్టుబడి కింద బంగారంపై తీసుకున్న రుణాలు రూ.2లక్షల వరకు మాఫీ చేయాలన్నారు. తక్షణ పెట్టుబడి సాయం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 అందజేయాలన్నారు. భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు నేరుగా పంట నష్టపరిహారం వారికే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల వ్యవసాయ అధికారి కే వెంకటరావుతో మాట్లాడగా కౌలు రైతులకు భూ యజమాని స్థానంలో పంట నష్ట పరిహారం ఇచ్చేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డి శ్రీనివాసకుమారి మాట్లాడుతు ముంపు గ్రామాలైన అన్నవరపులంక బొమ్మ వారి పాలెం గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళల రుణాలు రద్దుచేసి, మరలా లక్ష రూపాయలు రుణం ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. వరద ముంపు గ్రామాల్లో పశువుల యజమానులకు రెండు లక్షల బ్యాంకు రుణాలు ఇవ్వాలని పశువులకు దాణా, ఎండు గడ్డి అందజేయాలన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ వరదల కారణంగా పాడైపోయిన మోటార్లు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, గృహోపకరణాలు నమోదు చేసి పరిహారం ఇప్పించాలన్నారు. పంట కాలువలో గుర్రపు డెక్క, తూటాకును తొలగించాలన్నారు. అన్నవరపు లంక గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు మాట్లాడుతు లంక గ్రామ పొలాల్లో వరదల కారణంగా ఇసుక మేట వేసిందని, వాటిని ఉపాధి పనుల ద్వారా తొలగించేటట్లు చేసి ఉపాధి కల్పించాలని, వరదల కారణంగా దెబ్బతిన్న అన్ని గృహాలకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతు నేతల బృందానికి తెలిపారు. కార్యక్రమంలో కొల్లి శివ నాగిరెడ్డి, విశ్రాంత బ్యాంకు ఏజీఎం, మాధవి, తోడేటి కుమారి కనగాల శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపర ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న వి కృష్ణయ్య,

ప్రజాశక్తి - తాడికొండ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అన్నారు. గురువారం తాడికొండ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కు ఈమేరకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ వరదలు పొంగి పొలాలు మునిగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, పొలాలను అధికారులు పరిశీలించి త్వరితగతిన నష్టపరిహారం చెల్లించా లని డిమాండ్ చేశారు. మినుము, వరి పంటలకు మాత్రమే పంట నష్టం అంచనా వేసినట్టు తమ దృష్టికి వచ్చిందని, పత్తి పొలాల్లో కూడా నీరు నిలబడి మొక్కలు ఉరకెత్తడం వలన పత్తి పంట కూడా నష్టపోయారన్నారు. గండ్లు పడిన కాలువలను వెంటనే పూడ్చి శాశ్వత పరిష్కారం చూపించా లన్నారు. కార్యక్రమ ంలో జిల్లా నాయకులు కనగాల పూర్ణచంద్రరావు, రైతు సంఘం మండల నాయకులు చింతల భాస్కరరావు, ఇమ్మడి రామారావు, బాణావత్ భద్రయ్య, జోజి, జొన్నల కోటిరెడ్డి, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : అధిక వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యం లో మండలం లోని కాజా గ్రామంలో రైతు భరోసా కేంద్రం అధికారులకు గురువారం వినతి పత్రం అందజేశారు. రైతులకు, కౌలు రైతులకు వెంటనే పరిహారం అందించాలని కోరారు. కాల్వలకు గండ్లు పూడ్చాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తమ్మా ప్రసాద రెడ్డి, ఆళ్ళ సాంబి రెడ్డి, గోపాల రెడ్డి, గాదె మాధవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని మండలం లోని వెలవర్తిపాడు గ్రామంలో కౌలురైతు సంఘం నాయ కులు బి రామకృష్ణ, ఎస్కె ఇమామ్ షరీఫ్, జలాలుద్దీన్, పిచ్చియ్య, రాములు తదితరులు గురువారం సచివాలయ కార్యదర్శి విజయ సాగర్ కి వినతి పత్రం ఇచ్చారు. గతంలో జె ఎల్ జి గ్రూపులు నిర్వహించి సక్రమం గా చెల్లించిన ప్పటికీ పంట రుణాలు ఇవ్వలేదని, అవి బ్యాంకు లోనే డిపాజిట్గా ఉన్నాయన్నారు. ఈ ప్రభుత్వ మైనా గ్రూపుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలని కార్య దర్శిని కోరారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు వై నేతాజీ, బి ముత్యాలరావు

క్రమబద్ధీకరణ హామీని విస్మరించిన ప్రభుత్వాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్‌నర్స్‌లను రెగ్యులర్ చేయాలని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆందోళన చేస్తున్న స్టాఫ్‌నర్స్‌లకు సిఐటియు మద్దతు తెలిపింది. గురువారం జిజిహెచ్‌లో కాంట్రాక్ట్ స్టాఫ్‌నర్స్‌ల ఆందోళన శిబిరంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ ప్రభుత్వాలు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీలు ఇవ్వడం మినహా పర్మినెంట్ చేయలేదని అన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో పని చేస్తున్న పర్మినెంట్ కాని ఉద్యోగులు, కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఈనెల 30వ తేదీన అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ధర్నాలలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్‌లు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. జెఎసి ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జిల్లా సెక్రటరీ జనరల్ బి.ముత్యాలరావు మాట్లాడుతూ క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం సాధనకు పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ఏపి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ కరోనా సమయంలో కాంట్రాక్టు స్టాఫ్‌నర్స్‌లు, విద్యుత్ ఉద్యోగులు ప్రాణాలకు తెగించి పని చేశారని, అప్పుడు వారిని దేవుళ్ళు అని పొగడ్తలతో ముంచెత్తారని, పర్మినెంట్ చేయాలని అనడిగితే పట్టించుకోవటం లేదని అన్నారు. అందరూ ఐక్యమై పోరాటం చేయడమే మార్గం అన్నారు.

మాట్లాడుతున్న పిన్నమనేని మురళీ కృష్ణ

బాధల్లో ఉన్న ప్రజలకు ఎర్రజెండా అండ

సాయమందించిన ఎంబివికె, దాతలకు అభినందనలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రజలకు ఇబ్బంది వచ్చినప్పుడు వారికి ఎర్రజెండా అండగా ఉంటుందని విజయవాడ ఎంబివికె ప్రధాన కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ చెప్పారు. ఇటీవల సుందరయ్యనగర్, మహానాడు ప్రాంతాల్లో కృష్ణానది వరదలకు ఇళ్లు నీటమునిగిన బాధితులకు సాయంతో పాటు సేవలందించిన వారికి అభినందన సభ గురువారం రాత్రి సుందరయ్యనగర్ బత్తుల రాజు భవన్‌లో జరిగింది. సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత సభలో ఎంబివికె బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడారు. బాధితులకు నాణ్యమైన ఆహారం అందజేయడంలో సిపిఎం ముందు పీఠిన ఉందని చెప్పారు. సాయమందించిన ఎంబి విజ్ఞాన కేంద్రం, దాతలకు అభినందనలు తెలిపారు. సిపిఎం పట్టణ కమిటీ, ప్రజా సంఘాల సహకారంతో ఐదు రోజుల పాటు ఈ ప్రాంతంలో బాధితులకు అక్కడే ఆహారం వండి పెట్టడం జరిగిందని చెప్పారు. నులకపేట ఎమ్మెల రామయ్య కాలనీలో కూడా భోజనంతో పాటు దాతల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. స్థానిక శాఖలు ఈ విపత్తులో ప్రజలకు అండగా నిలిచాయని కొనియాడారు. అనేక మంది కార్యకర్తలు వరద బాధితులకు అండగా శ్రమించి మానవ సేవే మాధవ సేవ అని నిరూపించారన్నారు. వరద నీటిలో మునిగిన 50 కుటుంబాలకు బత్తుల రాజు భవనం పునరావాస కేంద్రం అయ్యిందని చెప్పారు. ముందుగా వక్తలను మహిళా నాయకురాలు కె.ఉషారాణి వేదిక పైకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, గాదె సుబ్బారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య, పిఎన్ఎం రాష్ట్ర నాయకులు జగన్, ఎంబివికె బాధ్యులు పి.విజయ, ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు, డివి భాస్కరరెడ్డి, రియాజ్ బాష, నారిన నాగేశ్వరరావు, పి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

30న అఖిల భారత డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి

పలుచోట్ల పోస్టర్ ఆవిష్కరణ - గుంటూరులో ర్యాలీ, ధర్నా జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం

మంగళగిరిలో

ప్రజాశక్తి - మంగళగిరి : అఖిల భారత డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం మంగళగిరి సిఐటియు కార్యాల యంలో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. 30వ తేదీన గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టర్ కార్యాలయం వద్ద వరకు జరుగుతున్న మహా ప్రదర్శన ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.చెంగయ్య విజ్ఞప్తి చేశారు. సిఐటియు అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా నాన్ పర్మినెంట్ కార్మికులు ఉద్యోగుల సమస్యల పరి ష్కారానికై సెప్టెంబర్ 30వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ర్యాలీలు, ధర్నాలు జరుగుతు న్నాయని తెలిపారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీలు ఇవ్వటం తప్ప చేసింది లేదని అందుకనే పర్మినెంట్ చేయాలని కోరుతూ కార్మికులు ఉద్యోగులందరూ ఐక్యంగా ఈ మహా ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యద ర్శులు వై కమలాకర్, ఎం బాలాజీ, సిఐటియు నాయకులు జేవీ రాఘవులు, టీ శ్రీరాములు, పాములు, పూర్ణ పాల్గొన్నారు.

తెనాలిలో

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : సెప్టెంబర్ 30 న చలో గుంటూరు జయప్రదం చేయాలని గురువారం సిఐటియు నాయకులు కరపత్రాలు పంపిణి చేశారు. తెనాలిలో వివిధ ప్రభుత్వ శాఖల, సంస్థలలోని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, టైం స్కేల్, పార్ట్ టైం, ఉద్యోగులకు పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు సమకూర్చాలని కోరుతూ సిఐటియు నాయకులు కె బి ప్రసాద్, ఎస్కె హుస్సేన్ వలి పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద కరపత్రాలు పంపిణిచేసి ప్రచారం నిర్వహించారు.

ఎర్రబాలెంలో

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :30 తేదీన గుంటూరులో ర్యాలీ, ధర్నా జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి పిలుపునిచ్చారు. ఎర్రబాలెం గ్రామంలో గురువారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఎం రవి పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. నాన్ పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారాని కై సెప్టెంబర్ 30న దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన ర్యాలీలు, ధర్నాల లో భాగంగా సిఐటియు గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 30న ఉదయం 10 గంటలకు గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన కేంద్రం నుండి మహా ప్రదర్శన, అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా లో కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పాలకులు అవుట్సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. చట్టం చెబుతున్న విధంగా శాశ్విత స్వభావం కలిగిన పనులు అన్నిటిలోనూ పరిమినెంట్ కార్మికులే ఉండాలని నిబంధనలను అధికారులు అమలు జరపాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి బాబు ఓ రామారావు కె కోటేశ్వరి టీ ఆదిలక్ష్మి ఎం పార్వతి శివకోటి అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపిడిఒ గా హనిమిరెడ్డి

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ మండల ఎంపిడిఓగా హనిమిరెడ్డి ఉద్యోగబాధ్యతలు గురువారం చేపట్టారు. గతంలో వీరు చిలకలూరిపేట నియోజకవర్గం ఎడ్లపాడు మండలం ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓకి టిడిపి నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆక్రమణలను ప్రజలే స్వచ్ఛంధంగా తొల గించుకొని పట్టణాన్ని సుందరంగా ఉండేలా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. చిలకలూరిపేట పట్టణంలో పెరిగిన ఆక్రమణలతోనే ట్రాఫిక్ సమస్య ఏర్పడిందన్నారు. దీనిని సరి చేయడానికి ఎవరికివారే ఆక్రమణలను తొలగించుకొవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలపై నిర్మా ణాలు, అక్రమణలు ఉంటే తొలగిస్తామని హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారస్తులు, చేతి వృత్తుల వారు, చిరు వ్యాపారులు సహకరించాలని కోరారు.

ఎఎంజి విద్యార్థినికి రజత పతకం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రాష్ట్రస్థాయి జూడో స్కూల్ గేమ్స్ పోటీలలో ఎఎంజి విద్యార్థి అమూల్యకి రజత పతకం సాధించిందని ఎఎంజి హైస్కూల్ హెచ్ఎం కపానందం గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యార్థినిని గుంటూరు జిల్లా డిఇఓ శైలజ, పల్నాడు జిల్లా డిఇఓ ఎం. వెంకటేశ్వర్లు అభినందించారన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతి సెక్టార్ పరిధిలో పోషకాహార మాసోత్సవాల కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ షేక్ పెదఇమాంబి అధ్యక్షతన అమరావతి ఎంపిపి మేకల హనుమంతరావు, టిడిపి సీనియర్ నాయకులు షేక్ జానీ, అమరావతి ఎంపిడిఓ టి.పార్వతిలు పాల్గొని గర్భిణీ స్త్రీలకు సీమంతం చేసి పోషక ఆహారాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో అమరావతి సర్పంచి పాలపర్తి రాజేశ్వరి, హెల్త్ సూపర్‌వైజర్ సామ్రాజ్యం, అంగన్వాడి టీచర్స్ ధరణికోట సూపర్‌వైజర్ భారతి దేవి, మండల హౌసింగ్ ఏఈ కే శ్రీనివాసరావు, టిడిపి నాయకులు నల్లి బోయిన శేఖర్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఇన్నెర్వీల్ క్లబ్ అఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో స్థానికి పసుమర్రు, జీనత్ ఎడ్యుకేషన్ సెంటర్ ఉర్దూ స్కూలుకు రూ.12000 విలువగల ఎక్స్ రే ప్రింటర్ అండ్ స్కాన్ మిషన్లను నాడు క్లబ్ నెంబర్ పంగులూరి ధనలక్ష్మి గురువారం అందజేశారు. తమ ఆర్థిక సహాయంతో అందిచామని క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని తెలియచేశారు. గతంలోనూ క్లబ్ తరపున ఎన్నో స్కూళ్లకు అవసరమైన వస్తువులని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ ఖాలీద్ ఖాన్, స్కూలు సెక్రటరీ రహమాన్, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధరల పెరుగుదల – సామాన్యులు విలవిల

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎన్నికలు లేవు కాబట్టి ధరల నియంతలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అశ్రుద్ధ చూపుతొంది. గతంలో ఎన్నికలు ఉన్నాయని అనేక పర్యాయములు పెట్రోల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించిన సంఘటనలు చూసాము. దసరా, దీపావళి, పెళ్లిళ్లు, శభకార్యాలు, ఇతర కార్యాలతో సెప్టెంబర్, అక్టోబర్ నెలలు ఖర్చుల నెలలుగా భావిస్తారు. నిత్యావసర సరుకుల ధరలు, బియ్యం, వంట సరుకులు, పేదలు, సామాన్యులు, మధ్య తరగతి వారిని భయాందోళనకు గురి చేస్తోంది. కంది పప్పు, కూర గాయల ధరలూ మండి పోతున్నాయి. వంట నూనెల ధరలు పైపైకి ఆకాశాన్నంటుతున్నాయి. ఆదాయం కంటే ఖర్చులు అధికమవడం, గతంలో ఎన్నడూ లేని విధంగా నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడుతున్నారు.

పెరిగిన ధరలు

పౌష్టికాహారం కోసం పిల్లలు తప్పక తీసుకోవాల్సిన పాలు, కోడిగుడ్లు కొనాలంటే పేదలు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో ఇంట్లో ఏమి వంటకాలు చేయాలో పాలుపోవడం

నిత్యావసర సరుకుల రకం	రెండు వారాల క్రితం ధరలు	ప్రస్తుత ధరలు
కందిపప్పు	రూ.150	రూ.173
నల్లపెసలు	రూ.100	రూ.130
పచ్చ పెసలు	రూ.110	రూ.140
అల్లం	రూ.150	రూ.180
పెద్ద ఉల్లి	రూ. 50	రూ. 80
ఎండుమిర్చి	రూ.180	రూ.220
చింతపండు	రూ.110	రూ.140
శనగపప్పు	రూ.90	రూ.120
ధనియాలు	రూ.105	రూ.120
నువ్వులు	రూ.180	రూ.170
పామోయిల్	రూ.80	రూ.95
సనప్లవర్ ఆయిల్	రూ.106	రూ.128
వెల్లుల్లి	రూ.250	రూ.400

లేదంటున్నారు.

వానలు, వరదల నేపథ్యం లో కూరగాయల పంటలు పాడయ్యాయని రైతులు అంటున్నారు. కొత్తగా వేసిన పంట చేతికి రావాలంటే, కనీసం మూడు నుంచి నాలుగు, ఐదు వారాలు పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే కూరగాయల ధరలు పెరిగాయని వ్యాపా రులు చెబుతున్నారు. ప్రస్తుతం పం డగల రోజులు కాబట్టి

కూరగాయలు రకం	గత వారం క్రితం ధర	ప్రస్తుతం ఉన్న ధరలు
టమోటా	రూ.30	రూ.50
వంకాయ	రూ.40	రూ.60
బెండకాయ	రూ.30	రూ.50
కాకర	రూ.30	రూ.50
బీరకాయ	రూ. 30	రూ.50
గోరుచిక్కుడు	రూ.30	రూ.50
దొసకాయ	రూ.30	రూ.50
తీగచిక్కుళ్లు	రూ.80	రూ.120



ప్రభుత్వం వెంటనే స్పందించి ధరలపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రైతు బజార్లో అధికమైన ధరలపై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రేషన్‌షాపులలోనైనా ప్రజలకు నిత్యావసరాలు సరఫరా చేయాలని కోరుతున్నారు.

నైపుణ్యాభివృద్ధి అధికారి బదిలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు గుంటూరు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిగా బదిలీ అయ్యారు. పల్నాడు జిల్లాకు బాపట్ల జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు బాధ్యతలు స్వీకరించనున్నారు.

నేటి నుండి ఉచితంగా గుండె వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా రేపటి నుండి ఈ నెల 30 తేదీ వరకు పిడుగురాళ్లలోని తమ హాస్పిటల్‌లో ఉచిత గుండె పరీక్ష శిబిరం నిర్వహించనున్నట్లు నరసరావుపేట శ్రీదత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 6303682376, 7893149751 సంప్రదించాలన్నారు.

అనిరాజ్‌కు జాషువా సాహితీ పురస్కారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణానికి చెందిన ఈనాడు పాత్రికేయుడు, ప్రముఖ కవి అయిన కూచిపూడి అనిరాజ్‌కు గుర్రం జాషువా సాహితీ పురస్కార ప్రధానం చేశారు. నవయుగ కవిచక్రవర్తి గుఱ్ఱం జాషువా129వ జయంతి పురస్కరించుకుని గుంటూరులో దళిత రచయితల సంఘం(దరసం), కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిరాజుకు షీల్డ్, ప్రశంసా పత్రం అందించి శాలువాతో ఘనంగా సత్కరించిచారు. కార్యక్రమంలో కార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ టి.అమర్ నాథ్, దరసం ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కవి డా.నూతక్కి పూర్ణప్రజ్ఞాచారి పాల్గొన్నారు.

నాటి ఎస్ఐ నేటి ట్రాఫిక్ సిఐ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ట్రాఫిక్ సిఐగా సిహెచ్ లోకనాథం గురువారం బాధ్యతలు స్వీకరించారు. లోకనాథం నరసరావుపేటలో 2014 నుండి 2018 వరకు ఎస్ఐ గా పని చేశారు. సమస్యాత్మక నరసరావుపేటలో శాంతి భద్రతల స్థాపనకు నేరాల నివారణకు లోకనాథం ఎంతో కృషి చేశారు. సిఐ లోకనాథం మాట్లాడుతూ నరసరావుపేటలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

మరిన్ని వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తాం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల కోసం తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎన్నో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఎంవి.రెడ్డి కంటి ఆస్పత్రి అధినేత డాక్టర్ ముద్దం వివేకానంద రెడ్డి అన్నారు. గురువారం నరసరావుపేట మండలంలోని లింగంగుంట్ల శంకరభారతిపురం జెడ్ హైస్కూల్లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో డాక్టర్ ఎల్ సృజన (ముద్దం) ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు కంటి చూపు సామర్థ్యం పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. నేపథ్యంలో హాస్పిటల్ సిబ్బందికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.పార్వతి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిఓఏ సుమంత్, పిఆర్ఓ దిలీప్, జాస్మిన్ పాల్గొన్నారు.

చీడపీడల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - ఈపూరు

ప్రకృతి వ్యవసాయ విధానాలతో పంటలను సాగు చేయడం ద్వారా చీడపీడలను నివారించడంతోపాటు రైతులకు పెట్టుబడి ఆదా అవుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకుడు టి.సైదయ్య అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో మహిళా రైతు నాసిన పద్మావతి ప్రకృతి వ్యవసాయ విధానంతో సాగుచేసిన మిరప పంటను ఆయన గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో డివిజన్ ఎంటి లు తిరుపతిరావు, భాస్కరరావు, కోటేశ్వరరావు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

100 రోజుల పాలనపై ప్రచారం

ప్రజాశక్తి - ఈపూరు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జీవీ.ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో గురువారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన శీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమంలో బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి శ్రీహరిబాబు చైర్మన్ ఎస్కె రఫాని కౌన్సిలర్లు అధికారులు ఆర్పీలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో 25, 26, 27, 28, 29, 30, 31 వార్డులలో గురువారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, టిడిపి నాయకులు కపలవాయి విజయ్ కుమార్, గట్టుపల్లి సత్యనారాయణ, రంగిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణం 16వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్‌లను అతికించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యెలినేడి రామస్వామి బలిజేపల్లి సురేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలో గురువారం మున్సిపల్ బాలుర హైస్కూల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొక్కలను నాటి సంరక్షించాలని పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సంక్షేమ పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఈ మేరకు గురువారం టిడిపి జిల్లా కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.

నాడు వితరణ-నేడు మరమ్మతులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కోసూరు వెంకటరత్నం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పిడుగురాళ్ల విజయ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ కోసూరు వెంకట సుబ్బారావు తన స్వగ్రామం రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కొన్నేళ్ల క్రితం రూ 2.50 లక్షల శుద్ధ జల యంత్రాన్ని 2016 లో వితరణ చేశారు. అప్పటి నుండి ఉపాధ్యాయులు విద్యార్థులు శుద్ధి చేసిన నీటిని తాగుతూ సద్వినియోగం చేసుకున్నారు. కొన్ని నెలల నుండి శుద్ధ జల యంత్రం మరమ్మతులకు గురికావడం ఉపాధ్యాయులు విద్యార్థులు ఇబ్బందులు పడడం తెలుసుకున్న డాక్టర్ కెవి.సుబ్బారావు రూ.15 వేలు వెచ్చించి మరమ్మతులు పనులు చేపట్టి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కోసూరు నాగేశ్వరావులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్లు, భవనాలశాఖకు ఎస్ఆర్ఎం వర్శిటీ సహకారం

ఒప్పందం పత్రాలను చూపుతున్న అధికారులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖకు సమగ్ర సహకారాన్ని అందించేందుకు ఏపీ ఎస్ఆర్ఎం. యూనివర్సిటీ ముందుకొచ్చింది. ప్రభుత్వం చేపట్టే నాణ్యమైన రోడ్ల నిర్మాణం, కొత్త టెక్నాలజీ అభివృద్ధి కోసం వర్క్‌షాప్‌ల నిర్వహణ వంటి కీలకమైన అంశాల్లో అవసరమైన సహకారాన్ని ఇచ్చేందుకు యూనివర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగం అంగీకరించింది. ఈ మేరకు రోడ్లు భవనాల శాఖతో ఎంవోయూ కుదుర్చుకుంది. గురువారం ఉదయం యూనివర్సిటీలో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో ఏపీ రోడ్లు భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ ఛీఫ్ నయిముల్లా, స్టేట్ హైవేస్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డిలు పాల్గొని ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. వర్సిటీ తరపున రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్ కుమార్ ఎంవోయూ పత్రాలపై సంతకం చేశారు. మూడేళ్ల పాటు ఈ ఎంవోయూ అమల్లో ఉండనుంది. ఎంవోయూలో భాగంగా ఆర్అండ్‌బీ విభాగంతో కలిసి ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన శాస్త్రీయ పరిశోధన, లేబోరేటరీ, ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్స్ నిర్వహిస్తారని, ఇఎన్‌సీ నయిముల్లా పేర్కొన్నారు. అంతేకాకుండా తక్కువ ఖర్చుతో రోడ్లను నిర్మించే టెక్నాలజీపై పరస్పరం చర్చించుకుని టెక్నాలజీని వినిమయం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఆర్అండ్‌బీ ఇంజినీర్లకు టెక్నాలజీ పరమైన అంశాల్లో గైడెన్స్ ఇవ్వడం, విద్యార్థులకు ఇంజినీర్ల ద్వారా గెస్ట్ లెక్చర్స్ ఇప్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు ప్రభుత్వం చేపట్టే అన్ని రకాల రోడ్ల నిర్మాణం, కొత్త టెక్నాలజీ అభివృద్ధి, వర్క్ షాప్ నిర్వహణ వంటి అంశాల్లో వర్సిటీ తరపున సమగ్ర సహకారాన్ని అందిస్తామని రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమకుమార్ పేర్కొన్నారు. అక్టోబరు 7న రాష్ట్ర ప్రభుత్వం తరపున తొలి వర్క్‌షాపును ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించ నున్నామని చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి హాజరయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం ఎంవోయూ పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపా, సివిల్ ఇంజినీరింగ్ హెడ్ డాక్టర్ రవితేజ, డాక్టర్ ఉమామహేశ్ రావు, డాక్టర్ భగత్ సింగ్, డాక్టర్ హరీష్, డాక్టర్ ప్రణవ్ పాల్గొన్నారు.

ఎఎస్ఎన్ కళాశాలలో ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ ఇచ్చిన 'ఫార్మసిస్ట్స్ మీటింగ్ గ్లోబల్ హెల్త్ నీడ్స్' అనే అంశంపై కళాశాల పరీక్ష విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.కోటిరెడ్డి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్యులు రోగికి ప్రాణం పోస్తే, ఆ వైద్యానికి ఫార్మసిస్ట్ అందించే సహకారం కీలకమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణ సభ నుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు పోస్టర్, కేస్ ప్రెజెంటేషన్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు బీఫార్మసీ, ఫార్మా-డీ విద్యార్థులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఐపిఎస్ఎఫ్ మెంటార్స్ జి.నంద గోపాల కష్ణ, పి.భార్గవి, కళాశాల అధ్యాపక బందం, బి ఫార్మసీ, ఫార్మా-డీ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు

ఇది మంచి ప్రభుత్వం కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ఐటీ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కష్టపడుతున్నట్లు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం తాడేపల్లి మండలంలోని ప్రాతూరు, కుంచనపల్లి, గుండిమెడ, మెల్లంపూడి, చిర్రావూరు గ్రామాలకు సంబంధించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ప్రాతూరు గ్రామంలో ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ కె.శకుంతల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు గుండిమెడ రమేష్, తాడేపల్లి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శీర్ల లాల్ చంద్, తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కష్ణ వందన, టీడీపీ ప్రాతూరు గమ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్, కానుగోలు కోటేశ్వరరావు, కంచర్ల రంగారావు, షేక్ నాగుల్, శ్రీను నాయక్, టీడీపీ జనసేన, కార్యకరలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండల పరిధిలోని గొట్టిపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం గ్రామసభను గురువారం నిర్వహించారు. విచ్చేసిన ఎమ్మెల్యే రామాంజనేయులు గ్రామంలోని సిసిరోడ్డు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఇంటికి ఇంటికి 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లు అంటించి ప్రభుత్వం వంద రోజులు పాలన గురించి తెలియజేశారు. అనంతరం కళ్యాణ మండపంలో సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ప్రత్తిపాటి మరియ రాణీ ఎంపీటీసీ సాదినేని సామ్రాజ్యం,కార్యదర్శి నాగిరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు,ఆలపాటి పండు,మండల కన్వీనర్ గింజు పల్లి శివరామ్ ప్రసాద్, జీ.వెంకటేశ్వరరావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

చేనేత కుటుంబాలకు వరద నష్ట పరిహారం

ప్రజాశక్తి - మంగళగిరి: కూటమి ప్రభుత్వం నేతన్నలకు అండగా అండగా నిలుస్తుందని ఏపీ పద్మశాలి వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వల్ల మగ్గాలలో నీరుచేరి జీవనోపాధి కోల్పోయిన చేనేత కుటుంబాలకు పరిహారంగా రూ.25 వేలు వంతున వారి ఖాతాల్లోకి జమ కావడం పట్ల ఆయా కుటుంబాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. నష్ట పరిహారం విడుదల అయిన సందర్భంగా మంగళగిరి రత్నాలచెరువులోని ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ సభ నిర్వహించారు.

ఘనంగా చిట్యాల ఐలమ్మ 129వ జయంతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే గళ్లా మాధవి గురువారం స్థానిక చంద్రమౌళి నగర్‌లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ రైతాంగ పోరాట యోధురాలు, ఆత్మ గౌరవానికి ప్రతీక అని కొనియాడారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, టిడిపి బిసి సెల్ అధ్యక్షులు వేముల కొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో:- గురువారం జిల్లా టిడిపి కార్యాలయంలో జిల్లా బిసి విభాగం ఆధ్వర్యంలో భూపోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడారు. టిడిపి నాయకులు సింహాద్రి కనకాచారి, కంచర్ల శివరామయ్య, వేములకొండ శ్రీనివాస్, మల్లె ఈశ్వరరావు, నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు, మాదాల చినకొండలరావు, తుమ్మేటి మురళి, రాచకొండ లక్ష్మయ్య, జంపని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ :ఖచిట్యాల ఐలమ్మ 129వ జయంతిని ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు గ్రామంలో గురువారం నిర్వహించారు. దీనికి రజక అభ్యుదయ గుంటూరు జిల్లా అధ్యక్షులు దావులూరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రజక అభ్యుదయ రాష్ట్ర అధ్యక్షులు వల్లూరు మధుసూదన్‌రావు విచ్చేశారు. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి వల్లూరు మధుసూదనరావు, దావులూరి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక అభ్యుదయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లూరు మధుసూదన్‌రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చిట్యాల ఐలమ్మ 129వ జయంతి వేడుకలు రజక అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో

తాడేపల్లి మండలం ప్రాతూరులో

ఘనంగా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో రజక అభ్యుదయ సంఘం వల్లూరు ఈశ్వరరావు, కృష్ణా జిల్లా అధ్యక్షులు నీలాపు సురేంద్రబాబు, వేమవరపు మల్లేశ్వరరావు, కార్యనిర్వహణ కార్యదర్శి పడమట ప్రసాద్, రజక అభ్యుదయ సంఘం విజయవాడ కార్యదర్శి అల్లూరి శేషగిరి, నూతక్కి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి : టిడిపి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు పణిధపు దుర్గ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐతానగర్ చాకలి చెరువు వద్ద ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జొన్నాదుల మహేష్, టి.హరిప్రసాద్, కౌన్సిలర్లు పి.త్రిమూర్తి, బ్రహ్మేశ్వరరావు, నాయకులు సిహెచ్. ఆంజనేయులు, కొడాలి సుబ్రమణ్యం, విజయ్, మునిపల్లి రామయ్య, కె.వేణుబాబురావు. నరసింహ, పి.శీను, కృష్ణ, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు .

చైర్మన్, డైరెక్టర్లకు సత్కారాలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ సంఘం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమతులైన నందం అబద్దయ్య, సివిల్ సప్లై డైరెక్టర్ గా నియమితులైన తోట పార్థసారథిలను గురువారం మంగళగిరి నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొల్లి వెంకటరామయ్య, టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, వాకా మాధవరావు, చావలి ఉల్లయ్య, మాజేటి వేణుగోపాలకృష్ణ, బత్తుల నాగరాజు, రుద్రు సాంబయ్య, మర్రి ఏసుబాబు, రుద్ర బ్రహ్మయ్య, బైరుబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపు యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ

ప్రజాశక్తి - చేబ్రోలు

యుటిఎఫ్ చేబ్రోలు మండల స్వర్ణోత్సవ మహాసభ ఈ నెల 28వ తేదీ ఉపాధ్యాయ భవన్ యుటిఎఫ్ మండల కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై రమేష్ బాబు, డి.నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఆహ్వాన పత్రికలను యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించ్చారు. గత సంవత్సరకాలంలో కమిటీ పని విధానాన్ని సమీక్షించుకొని నూతన కమిటీని ఎన్నుకోవడానికి ఈ మహాసభ వేదిక కానున్నదని తెలియజేశారు. ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు అతిధిగా మహాసభకు హాజరుకానున్నట్లు చెప్పారు. మండలంలోని ఉపాధ్యాయులు అందరూ స్వర్ణోత్సవ మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేరాలపై నిఘా ఉంచండి : ఎస్పి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నేరాలపై నిఘా ఉంచాలని గుంటూరు జిల్లా ఎస్పి సతీష్ కుమార్ అన్నారు.గురువారం ప్రత్తిపాడు సర్కిల్ కార్యాలయానికి సాధారణ తనిఖీలో భాగంగా వచ్చినట్లు తెలిపారు.పలు కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది కొరత గురించి ప్రస్తావించగా కేటాయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు,ఎస్ఐ నాగేంద్ర ఉన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని 18, 19, 29 వార్డులలో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బి.శేషన్న గురువారం పరిశీలించారు. పట్టణంలోని 40 వార్డులలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

నూతన ఎంపిడిఒ గా కె.లలిత

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు నూతన ఎంపిడిఓగా కె.లలిత గురువారం బాధ్యతలు స్వీకరించారు. వారు ప్రకాశం జిల్లాలో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా చేబ్రోలు వచ్చారు. గతంలో ఇక్కడ ఈవో పిఆర్, ఆర్‌డిగా విధులు నిర్వర్తించారు. ప్రజలకు అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపిడిఓ పేర్కొన్నారు. పలువురు అధికారులు ఆమెకు అభినందనలు తెలిపారు.

ఆర్‌విఆర్‌లో అంతర్జాతీయ శాంతి దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

శాంతి సంస్కృతిని ప్రతి ఒక్కరి మనస్సులో నింపుకున్నప్పుడే జీవితం ప్రశాంతంగా కొనసాగుతుందని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. అంతర్జాతీయ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్‌విఆర్‌లో శాంతిమార్గం అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందచేశారు. సర్వత్రా శాంతియుత భావాలను బలోపేతం చేయడానికి అన్ని దేశాల ప్రతినిధులు అనేక కార్యక్ర మాల ద్వారా శాంతి చర్చలు, ఇతర పరస్పర ఒప్పందాలతో తమ ఐకమత్యాన్ని చాటుతున్నాయని కాలేజి సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఎథిక్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎన్.రేణుక పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

సరికొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం

విజ్ఞాన్స్‌లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

నాన్ లీనియర్ అనాలిసిస్‌తో ఆవిష్కరణలను, పరిశోధనలను వేగంగా తీసుకెళ్లటంతోపాటు ఖచ్చితత్వం కలిగించి, సరికొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుందని ఇటలీలోని పొలిటెక్నికో డి టోరినో డాక్టర్ శాంటో బెనర్జీ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నాన్-లీనియర్ అనాలిసిస్ అండ్ సైంటిఫిక్ కంప్యూటింగ్' అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా 'ఐసీఎన్ఏఎస్‌సీ-2024' ప్రత్యేక సంచిక విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇటలీలోని పొలిటెక్నికో డి టోరినో డాక్టర్ శాంటో బెనర్జీ మాట్లాడుతూ నాన్ లీనియర్ విశ్లేషణ సాంకేతికత, ఇంజినీరింగ్ సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందన్నారు. లీనియర్ పద్ధతులతో సాధ్యం కాని సమస్యలను ఇది అర్థం చేసుకుని పరిష్కరించడానికి సహకరిస్తుందన్నారు. ఉదాహరణకు వాతావరణ మార్పులపైగానీ, భూకంపాలను అంచనా వేసే విషయాలలో నాన్ లీనియర్ అనాలిసిస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నాన్ లీనియర్ సిస్టమ్స్ వాస్తవ ప్రపంచ సమస్యలకు దగ్గరగా ఉంటాయన్నారు. ఎన్ఐటీ దుర్గాపూర్ ప్రొఫెసర్ సమర్జిత్‌కర్ మాట్లాడుతూ సైంటిఫిక్ కంప్యూటింగ్‌ను ఉపయోగించడం వలన పెద్ద గణనలతో పాటు సంక్లిష్ట సిమ్యులేషన్లతో కఠినమైన ఇంజినీరింగ్, శాస్త్రీయ పరిశోధనలు వేగవంతం చేయవచ్చునన్నారు. ఇది ఆస్ట్రోఫిజిక్స్ నుండి మెటీరియల్ సైన్స్ వరకూ విస్తృతంగా ఉపయోగపడుతుందన్నారు. ఐఐటీ ధన్‌బాద్ ప్రొఫెసర్ శ్రీనివాసరావ్ పెంట్యాల మాట్లాడుతూ సైంటిఫిక్ కంప్యూటింగ్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి చాలా ఎక్కువ గణనలను, డేటా విశ్లేషణను తక్కువ సమయంలోనే చేయవచ్చునన్నారు. పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుపతిరావ్ పాడి మాట్లాడుతూ విద్యార్థుందరూ స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమేటిక్స్) కాన్సెప్ట్‌ను అర్థం చేసుకోవాలన్నారు. ప్రస్తుత ప్రపంచం మొత్తం మేథమేటిక్స్ మీదనే దష్టి కేంద్రీకరిస్తుందన్నారు. సదస్సులో టాంజానియాలోని యూనివర్సిటీ ఆఫ్ డొడోమా అధ్యాపకులు డాక్టర్ జీ.శ్రీనివాసరావు, అలహాబాద్‌లోని ఎమ్ఎన్ఎన్ఐటీ ప్రొఫెసర్ శివ్ దత్‌కుమార్, ఐఎస్ఐ కోల్‌కత్త ప్రొఫెసర్ అరుప్‌కుమార్‌దాస్, సిక్కిం మణిపాల్ యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ అసిత్ సాహ ప్రసంగించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వైస్‌చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అనితాదేవి

టిజెపిఎస్‌లో అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక టిజెపిఎస్ కళాశాలలో గురువారం గుంటూరు జిల్లా పాఠశాల క్రీడా సమైఖ్య వారు గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల పరిధిలో 14, 17 సంవత్సరాల బాల, బాలికల అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కళాశాల పి.జి. ప్రిన్సిపాల్ డాక్టర్. యస్.అనితాదేవి, డిగ్రీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఏ.భానుమురళి ప్రారంభించారు.ఈ పోటీలలో రెండు నియోజకవర్గాల నుండి 530 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరుగుపందెంలో 100, 200, 600, 800, 1500, 3000 మీటర్లు, త్రోస్‌లో షార్ట్‌పుట్, డిస్క్, జంప్‌లో హైజంప్, 100 మీటర్లు హడిల్స్ పోటీలు నిర్వహించారు. వీటిలో ప్రధమ, ద్వితీయ స్థానాలు పొందిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఆర్.శివాజి తెలిపారు. ఈ పోటీలను రీజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఏడ్యుకేషన్, ఇనెస్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉమెన్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డాక్టర్ మొహమ్మద్ భాషా పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలల వ్యాయామ అధ్యాపకులు ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, విజయకుమార్, శ్రీనివాసరావు, శంకర్, అప్పారావు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక అంశాలపై స్పందించాలి : కెఎస్ లక్ష్మణరావు

27న జాషువా జయంతి సభ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుముఖ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు, డాక్టర్ రమణ యశస్వి

ప్రజాశక్తి-గుంటూరు

గుర్రం జాషువా స్ఫూర్తితో విద్యార్థులు చదువుతోపాటు సమాజిక సమస్యలపైనా స్పందించాలని వక్తలు పేర్కొన్నారు. నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 129వ జయంతిని పురస్కరించుకొని స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ), డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డివైఎఫ్ఐ) సంయుక్త ఆధ్వర్యంలో నగంరలోని వివిధ కాలేజిలో జాషువా రచనలపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గురువారం పోటీల విజేతలకు స్థానిక బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో బహుమతులు అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.కిరణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ జాషువా ఒక గొప్ప సామాజిక కవి అని అన్నారు. మన సమాజంలో కుల వివక్షత అనేక వేల సంవత్సరాల నుండి ఇప్పటికీ కొనసాగుతుందన్నారు. జాషువా వివక్షతను తన కవిత్వం ద్వారా దునుమాడారన్నారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు వివక్షత, సామాజిక, సాంఘిక అంశాలపై స్పందించాలని సూచించారు. ప్రముఖ వైద్యులు, సాహితీ ప్రియులు డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌరులుగా ఉండాలని, జాషువా స్ఫూర్తితో సమాజంలో సమస్యలపై స్పందించాలని కోరారు. వందేళ్ల క్రితం రాసిన జాషువా కవిత్వం నేటికీ చెప్పుకుంటున్నాం అంటే అయన గొప్పతనం అర్థం అవుతుందని అన్నారు. గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు మాట్లాడుతూ జాషువా వంటి గొప్ప కవి ఉమ్మడి గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతంలో జన్మించడం మనకు గర్వకారణమన్నారు. జాషువా మూఢనమ్మకాలను, విగ్రహారాధనను, మతత్వాన్ని వ్యతిరేకించారని, రైతులు, దళితులు, మహిళల సమస్యలపై తన కలాన్ని, గళాన్ని ఎక్కుపెట్టారన్నారు. నేటి సామాజిక, ఆర్థిక రాజకీయ పరిణామాల నేపధ్యంలో ఆయన సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు.అనంతరం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత అతిథులు, విద్యార్థులు కలిసి జాషువా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.కె. సమీర్, నగర అధ్యక్షులు యశ్వంత్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు ఎస్.పద్మ, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఈమని అప్పారావు, కె.నళినీకాంత్, వై.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో లక్ష్మణరావు, డాక్టర్‌యశస్వి, పాశం రామారావు తదితరులు

ప్రజాశక్తి - పొన్నూరు : గుంటూరులోని జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న జాషువా జయంతి సభను జయప్రదం చేయాలని పొన్నూరులో నాయకులు ప్రచారం నిర్వహించారు. సాహితీ అభిమానులు పెద్ద సంఖ్యలో సభకు హాజరు కావాలని కోరారు. సిఐటియు నాయకులు నిమ్మకూరి రమేష్‌బాబు, కొడూరు వాసు బాబు, కట్టుపల్లి వసంత కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు జాషువా జయంతి సభ

జాషువా 129వ జయంతి సందర్భంగా శుక్రవారం సాయంత్రం 4గంటలకు 2/7 బ్రాడీపేటలోని గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రంలో కవితా పురస్కార సభ జరుగుతుందని విజ్ఞానకేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో ప్రముఖ సాహితీ వేత్తలు గంటేడ గౌరునాయుడు, గుమ్మా సాంబశివరావుకు జాషువా కవితా పుర స్కారం - 2024 అందిస్తున్నట్లు తెలిపారు. సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ తదితరలు పాల్గొని ప్రసంగిస్తారని, కవులు, కళాకారులు, సాహితీ ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విద్యుత్ సమస్యలపై అదాలత్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యుత్ వినియోగదారుల అదాలత్ గురువారం స్థానిక విద్యుత్ భవన్‌లో జరిగింది. గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గాలలో పాటు టూరురూరల్,పెదకాకాని మండల పరిధిలోని వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన అదాలత్‌తో వచ్చిన పది సమస్యలు అక్కడకక్కడే పరిష్కారం చేసినట్టు ఎస్ఈ విజయకుమార్ తెలిపారు. చైర్ పర్సన్ విక్టర్ ఇమ్మానుయేల్,సభ్యులు వెంకటకృష్ణ, ఎ.సునీత, సిహెచ్. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి శ్రీనివాస బాబు, డిప్యూటీ ఇంజనీర్లు పీహెచ్ ఖాన్ గారు, రాజ్ మోహన్ , వినియోగదారుల ఫోరం సభ్యులు, స్థానిక వినియోగదారులు హాజరు అయ్యారు. విద్యుత్ సమస్యలు ఉంటే విజయవాడ లోని వినియోగదారుల విద్యుత్ అదాలత్ కార్యాలయంలో సంప్రదించవలసినదిగా విక్టర్ ఇమ్మానుయేల్ తెలియచేశారు. ఈ అదాలత్ గురించి విద్యుత్ వినియోగదారులలో విస్తృత ప్రచారం ప్రచారం చేయమని తెలిపారు.

మాట్లాడుతున్న విక్టర్ ఇమ్మానుయేల్

బండ్లమూడి గార్డెన్స్‌లో హస్తకళా ఉత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని బండ్లమూడి గార్డెన్స్‌లో నాబార్డు వారు ఏర్పాటు చేసిన హస్త కళా ఉత్సవంలో వస్త్ర ప్రదర్శనను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్.గోపాల్ , ఎస్‌బిఐ డిజియం కష్ణకుమార్ బి.ప్రభు, యుబిఐ డిజియం ఎస్.జవహర్, నాబార్డ్ డిజియం శరత్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి, ఎల్‌డియం మహిపాల్‌రెడ్డితో కలసి ప్రారంభిం చారు. స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన హస్త కళా వస్తువులు, చేనేత వస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నాబార్డ్ ఏర్పాటు చేసిన హస్త కళా ఉత్సవం చేనేత కళాకారులకు, చేతి వృత్తుల కళాకారులకు ఖచ్చితంగా మార్కెటింగ్ సదుపాయాలు పెంచడంలో ఉపయోగపడుతుందన్నారు. నాబార్డ్ సంస్థ కేవలం మహిళలకు, యువతకు, చేతి వృత్తిల వారికి, చేనేత వారికి వివిధ రకాలైన అంశాలలో శిక్షణ ఇవ్వడమే కాకుండా, వారి ఉత్పత్తుల అమ్మకానికి ఇలాంటి ప్రదర్శనను ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు.నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్.గోపాల్ మాట్లాడుతూ ఈ హస్త కళా ఉత్సవం ఈ నెల 26 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి రోజూ ఉదయం 11 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. మొత్తం 46 స్టాల్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. చేనేత వస్త్ర ప్రదర్శనలో ధర్మవరం, వెంకటగిరి, ఫణిదం, పుత్తూరు, చీరాల, ఉప్పాడ, కడప, చీమకుర్తి, కోనసీమ, ఐలాపురం, పుంగనూరు, మాధవరం, అనకాపల్లి, మదనపల్లి, ఉదయగిరి, నెల్లూరు, విశాఖపట్నం, మంగళగిరి, పొంచంపల్లి, ఆరుంబాక ప్రాంతాల చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే తెలంగాణ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రాల స్టాల్స్ కూడా ఉన్నాయన్నారు. నాబార్డు ఆర్థిక సహాయంతో శిక్షణ పొందిన ఉత్పత్తి దారులచే అమ్మకాలు చేస్తున్నందున ధర తక్కువగా, ఉత్పత్తి నాణ్యతగా వుంటుందన్నారు. గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా నాబార్డు గత నాలుగు దశాబ్ధాలుగా పని చేస్తుందని , అందులో భాగంగా చేతి వృత్తులు మరియు చేనేత వృత్తుల వారి అభివృద్ధి కోసం తగు శిక్షణలు అందించి , ప్రదర్శన మరియు అమ్మకం స్టాళ్ల ను ఏర్పాటు చేయడం ద్వారా వివిధ రకాలైన మార్కెటింగ్ సదుపాయాలు ఉత్పత్తిదారులకు అందుబాటులో తీసుకురావడం నాబార్డు ఉద్దేశం అన్నారు. ప్రజలు వస్త్ర ప్రదర్శనను సందర్శించి, చేనేత అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో చేనేత సొసైటి సంఘాల ప్రతినిధులు, చేనేత, హస్త కళాకారులు పాల్గొన్నారు.

స్టాల్స్ పరిశీలిస్తున్న జేసీ, వివిధ బ్యాంకుల అధికారులు